మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యం

ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి



సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్: గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. బుధవారం 10, 20వ వార్డుల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ప్రస్తుతం 20 వార్డుల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.22.87కోట్లు మంజూరయ్యాయని, ప్రాధాన్యత క్రమంలో పనులు చేపడతామని తెలిపారు. సీఎం కేసీఆర్ కృషితో గజ్వేల్ అభివృద్ధికి వేదికగా మారిందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జకీయొద్దీన్, ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా, కౌన్సిలర్లు గోపాల్‌రెడ్డి, రహీమ్ పాల్గొన్నారు.

బీమా చెక్కు పంపిణీ

మండలంలోని దిలాల్‌పూర్ గ్రామంలో నాలుగు నెలల క్రితం కరెంట్‌షాక్‌తో మృతిచెందిన కొంపల్లి బుచ్చయ్య కుటుంబానికి మంజూరైన బీమా చెక్కును ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అందించారు. రూ.2లక్షల ప్రమాద బీమా చెక్కు బాధిత కుటుంబానికి అందించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ గజ్వేల్ మండల అధ్యక్షుడు బెండె మధు, సర్పంచ్ సుధామ దయాకర్‌రెడ్డి, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తాం



కరపత్రాలు పంపిణీ చేస్తున్న బొమ్మ శ్రీరాంచక్రవర్తి, తదితరులు

హుస్నాబాద్: రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తామని రాష్ట్ర హౌజ్‌ఫెడ్ మాజీ చైర్మన్, బీజేపీ నియోజకవర్గ నాయకుడు బొమ్మ శ్రీరాంచక్రవర్తి అన్నారు. పట్టణంలోని ఆఫీస్ రోడ్‌లో బుధవారం ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 24న పట్టణంలో నిర్వహించే బీజేపీ కార్నర్ మీటింగ్‌కు ప్రజలు హాజరు కావాలని కోరారు. హుస్నాబాద్ ప్రాంతంలో పరిపాలన మార్పుకు నాంది పలికేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ప్రధాని నరేంద్రమోదీ అందిస్తున్న సంక్షేమ పథకాలకు ప్రజలు ఆకర్షితులవుతున్నారని, రానున్న రోజుల్లో బీజేపీ అధికారంలో వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ కో కన్వీనర్ వేణుగోపాల్‌రావు, కౌన్సిలర్లు దొడ్డి శ్రీనివాస్, కోమటి స్వర్ణలత, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి తోట స్వరూప, నాయకులు విద్యాసాగర్, సతీష్, సమ్మయ్య, రాంప్రసాద్, శరధ్, దివ్య, మహేశ్వర్ తదితరులు ఉన్నారు.

క్లుప్తంగా

పుస్తకావిష్కరణ



పుస్తక పఠనం చేస్తున్న సీఐటీయూ నాయకులు

కొండపాక(గజ్వేల్): మండలంలోని దుద్దెడలో సీఐటీయూ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ పుస్తకాన్ని ఆవిష్కరించి పఠనం చేశారు. సీఐటీయూ మండల కార్యదర్శి అమ్ముల బాల్‌నర్సయ్య మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం మత విద్వేషాలను రెచ్చగొడుతుదన్నారు. మార్క్సిస్టు సిద్దాంత ఆలోచన పరుల్లో భగత్ సింగ్ ఒకరని, మానవీయతను నిలబెడుతూ సైద్ధాంతిక అధ్యయనం చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు ప్రభాకర్, జయ, శ్రీనివాస్, సురేందర్, రాజు కళ, మల్లేశం, వెంకటయ్య, లచ్చవ్వ, నర్సవ్వ, రాజవ్వ తదితరులు పాలొన్నారు.

నియామకం



రవితో రాష్ట్ర కార్యదర్శి ప్రశాంత్, తదితరులు

కొండపాక(గజ్వేల్): ఎన్‌ఎస్‌యూఐ మండల ఇన్‌చార్జ్‌గా మండలానికి చెందిన కుంచెం రవి నియామకమయ్యారు. ఈ మేరకు ఎన్‌ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూర్ వెంకట్ అందించిన నియామక పత్రాన్ని రాష్ట్ర కార్యదర్శి రాచకొండ ప్రశాంత్ అందించి, రవిని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ మంద కొమురయ్య, ఎన్‌ఎస్‌యూఐ నాయకులు పవన్, నరేష్, వినయ్, రాకేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

వివక్ష సరికాదు



చెక్కు అందిస్తున్న రామకృష్ణగౌడ్

సిద్దిపేటకమాన్: బహుజన వర్గానికి చెందిన ఎమ్మెల్యేపై వివక్ష తగదని బీఎస్పీ నాయకులు అన్నారు. సిద్దిపేట అంబేడ్కర్ చౌరస్తాలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో వారు నాయకులు మాట్లాడారు. మూడు రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందిన ఎమ్మెల్యే సాయన్న అంత్యక్రియలు అధికారిక లాంచనాతో జరపకపోవడం సరికాదన్నారు. ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజలకు సేవలందించిన సాయన్నను ప్రభుత్వం విస్మరించడాన్ని ఖండిస్తున్నామన్నారు. నాయకులు ఉమేష్, యాదగిరి, బాబు, స్వామి పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

చేర్యాల(సిద్దిపేట): మండలంలోని పోతిరెడ్డిపల్లెలో తాటిచెట్టు పైనుంచి పడి గాయపడిన గడ్డం మల్లయ్యగౌడ్‌కు దాతలు ఆర్థిక సాయం అందించారు. తాడిటాపర్స్ కో–ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం రూ.15వేలను అందించగా, తెలంగాణ ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు, భారతీయ గౌడ సంఘం అధ్యక్షుడు ప్రతాని రామకృష్ణగౌడ్ చేతుల మీదుగా వీటిని పంపిణీ చేశారు. కార్యక్రమంలో గౌడ ప్రతినిధులు మల్లేశం, నరేష్, కార్తీక్, సురేష్, ఆంజనేయులు, శ్రీనివాస్, రాజు, ఐలయ్య ఉన్నారు.

26న దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణ

అల్లాదుర్గం(మెదక్): ఈనెల 26వ తేదీన సంగారెడ్డి జిల్లా కేంద్రంలో తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణ, కురుమ సంఘం భవన నిర్మాణ శంకుస్థాపన ఆహ్వాన పత్రికను సంగారెడ్డి కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు పుష్పనగేశ్ బుధవారం అల్లాదుర్గంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి హరీశ్‌రావు చేతుల మీదుగా కొమురయ్య విగ్రహావిష్కరణ, సంఘం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారన్నారు. సంగారెడ్డి, మెదక్ జిల్లాకు చెందిన కురుమ కులస్తులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాలనను విజయవంతం చేయాలన్నారు. ఆహ్వాన పత్రిక విడుదల కార్యక్రమంలో అల్లాదుర్గం కురుమ సంఘం అధ్యక్షుడు విఠల్, టేక్మాల్ మండల అధ్యక్షుడు సత్తయ్య, పెద్దశంకరంపేట అధ్యక్షుడు దేవయ్య, టేక్మాల్ యూత్ అధ్యక్షుడు నవీన్ కురుమ, అల్లాదుర్గం యూత్ అధ్యక్షుడు నర్సింలు కురుమ, రేగోడ్ యూత్ అధ్యక్షుడు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ కార్నర్ సమావేశం

పాపన్నపేట(మెదక్): బీజేపీ కార్నర్ సమావేశాలు నిర్వహిస్తోంది. బుధవారం మండలంలోని మిన్‌పూర్ శక్తికేంద్రంలో బుధవారం ప్రజాగోస– బీజేపీ భరోసా కార్నర్ సమావేశం జరిగింది. సమావేశంలో హైకోర్టు సీనియర్ న్యాయవాది తాళ్ళపల్లి రాజశేఖర్ మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వడ్ల సంతోష్ చారి, మల్ల నారాయణ, శక్తి కేంద్ర ఇన్‌చార్జిలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

పెరటి కోళ్లతో అదనపు ఆదాయం



లబ్ధిదారులకు పెరటి కోళ్లను అందిస్తున్న మోహన్‌లాల్

కొండపాక(గజ్వేల్): పెరటి కోళ్ల పెంపకం లాభదాయకమని వెటర్నరీ వైద్యుడు మోహన్‌లాల్ అన్నారు. మండలంలోని కొండపాక వెటర్నరీ ఆస్పత్రిలో 80 మంది లబ్ధిదారులకు పెరటి కోళ్ల యనిట్లను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మోహన్‌లాల్ మాట్లాడుతూ సహజంగా ఇంటి పరిసరాల్లో లభించే ఆహార పదార్థాలను తీని పెరిగే పెరటి కోళ్లతో మంచి ఆదాయం ఉంటుందన్నారు. 2 నెలల కాలవ్యవధిలో మార్కెటింగ్ చేసుకోవచ్చని, మార్కెట్లో అధిక ధర పలుకుతుందన్నారు. ఒక్కో యూనిట్ ధర రూ.2,400 ఉండగా, లబ్దిదారులు రూ.600 చెల్లిస్తే ప్రభుత్వం సబ్సిడీపై వీటిని అందిస్తుందన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మంచాల అనుసూయ, గొర్రెల పెంపకందారుల మండల అధ్యక్షుడు మంచాల కనుకరాంలు, జూనియర్ వెటర్నరీ వైద్యులు కొండల్‌రెడ్డి, వెటర్నరీ అసిస్టెంట్లు స్వప్న, వెంకట్, రాజు, సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన ఉండాలి



మాట్లాడుతున్న ఎస్‌ఐ చైతన్య కుమార్ రెడ్డి

దుబ్బాక: మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని దౌల్తాబాద్ ఎస్‌ఐ చైతన్య కుమార్ రెడ్డి విద్యార్థులకు సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు సైబర్ క్రైమ్, మహిళా, పోక్సో చట్టాలు, మానవ అక్రమ రవాణా, బాల్య వివాహాలు, డయల్ 100పై అవగాహన కల్పించారు. మహిళల రక్షణకు షీటీమ్స్ ఎంతగానో ఉపయోగపడుతున్నాయని, ఆన్‌లైన్ మోసాల ఉచ్చులో ఎవరూ పడకూడదని సూచించారు.

క్రమం తప్పకుండా టీకాలు ఇవ్వాలి



కార్డులు అందజేస్తున్న సర్పంచ్

నంగునూరు(సిద్దిపేట): గర్భిణులకు క్రమం తప్పకుండా నెలవారి టీకాలను అందించాలని సర్పంచ్ పంగ కుమారస్వామి ఆరోగ్య కార్యకర్తలకు సూచించారు. పాలమాకులలో బుధవారం గర్భిణులకు ఏఎన్‌సీ గ్రీన్ కార్డులను అందజేశారు. గర్భిణులు తీసుకోవాల్సిన పౌష్టికాహారం, వాక్సిన్ల వివరాలను కార్డులో పొందుపర్చామని, ప్రతీ బుధవారం ఆరోగ్య కేంద్రంలో టీకాలు ఇస్తారన్నాని తెలిపారు. కార్యక్రమంలో ఏఎన్ఎం రేణుక, ఆశ కార్యకర్తలు బాల్‌లక్ష్మి, కవిత, మణెమ్మ పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరం



చెక్కు అందిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కొమురవెల్లి(సిద్దిపేట): సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని గురువన్నపేట ఎంపీటీసీ బచ్చల సాయిమల్లు, బీఆర్ఎస్ నాయకులు వైనాల పరశురాములు అన్నారు. గురువన్నపేటకు చెందిన వైనాల నాగమణికి ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం మంజూరైన రూ.45వేలు, తపాసుపల్లి రాజనర్సుకు రూ.35వేలు, నంగి అశోక్‌కు రూ 28 వేలు, కొత్వాల స్వామికి రూ.25 వేలను బుధవారం అందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మైనార్టీ మండల అధ్యక్షుడు అర్షద్, యూత్ నాయకులు బుడిగే రమేష్‌గౌడ్, శ్రీకాంత్, వెంకట్, వెంకటేశ్వర్ రెడ్డి, ఎల్లయ్య, గణేష్ పాల్గొన్నారు.

విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ



నంగునూరు: ఉపాధ్యాయిలతో విద్యార్థులు



తొగుట(దుబ్బాక): ఉపాధ్యాయులైన విద్యార్థులు

నంగునూరు(సిద్దిపేట): స్వపరిపాలన దినోత్సవం సందర్భంగా రాజగోపాల్‌పేట ప్రాథమిక పాఠశాలలో బుధవారం విద్యార్థులు ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. చక్కగా బోధించిన చిన్నారులను సర్పంచ్ రాజేంద్ర, ఎస్‌ఎంసీ కమిటీ చైర్మన్ సాయిబాబు, హెచ్‌ఎం వినోద అభినందించి, వారికి బహుమతులు అందజేశారు.

తొగుట(దుబ్బాక): మండలంలోని రాంపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆశిత పాఠశాల హెచ్‌ఎంగా, సాయి చరణ్ ఎంఈఓగా, ఉపాధ్యాయులుగా గణేష్, జానకి, లాస్య, కరుణ, అవినాష్ వ్యవహరించారు. తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి ఆకట్టుకున్నారని పాఠశాల హెచ్‌ఎం రేణుక తెలిపారు.

వైభవంగా సుబ్రమణ్యస్వామి విగ్రహ ప్రతిష్ఠ



పంచలోహ విగ్రహాలకు క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం

కొండపాక(గజ్వేల్): మండలంలోని మర్పడ్గ విజయదుర్గా సమేత సంతాన మల్లికార్జున స్వామి క్షేత్రంలో బుధవారం చెప్పెల హరినాథ శర్మ పర్యవేక్షణలో సుబ్రమణ్య స్వామి విగ్రహ ప్రతిష్ఠ నిర్వహించారు. తమిళనాడులోని తిరుత్తరణీ సుబ్రమణ్య స్వామి ఆలయ పండితుడు వీఎస్ గోపిగురుకుల్ ఆధ్వర్యంలో ఋత్విజుల బృందం మంత్రోచ్ఛరణల మధ్య, శ్రీవల్లి దేవసేనా సమితీ సుబ్రమణ్య స్వామి పంచలోహ విగ్రహాలకు ప్రాణ ప్రతిష్ఠ, పూజలు చేశారు. ఈసందర్భంగా ఆదివాసాంగ హోమం, రావిచెట్టు వద్ద ఏకాదశ ఫణోదంచిత సుబ్రమణ్య స్వామి విగ్రహానికి పంచలోహ ఉత్సవ మూర్తులకు జలాదివాసం, ధాన్యాదివాసం తదితర కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఇల్లెందుకు చెందిన రమణారావు కుటుంబీకులు, పురోహితులు సోమేశ్వరశర్మ, మోహనకృష్ణ శర్మ, శివకుమార్, శ్రీరాం గురుకుల్, పురానందన్, రంజిత్ ఆలయ కమిటీ సభ్యులు గట్టు విఠల్, సుదర్శన్‌రెడ్డి, మోహన్‌దాస్, మర్యాల రవీందర్, నర్సింహ్మారెడ్డి, తిరుపతిరెడ్డి, మల్లికార్జున్, భక్తులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు



విగ్రహాలకు జలాభిషేకం చేస్తున్న సర్పంచ్

మద్దూరు(హుస్నాబాద్): మండలంలోని రేబర్తి గ్రామంలో సీతారామలక్ష్మణ భక్త ఆంజనేయ స్వాముల విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం బుధవారం ఘనంగా ప్రారంభమైంది. మూడు రోజుల పాటు సాగే కార్యక్రమంలో తొలిరోజు గణపతి పూజ, అగ్నిప్రతిష్ఠ, కలశపూజ, హోమ యజ్ఞ ప్రవేశం, దేవతల విగ్రహాలకు జల, క్షీరాభిషేకం నిర్వహించారు. ఆలయ నిర్మాణ, ధర్మకర్త మొగ్గుళ్లపల్లి ఉపేందర్, సర్పంచ్ నాంపల్లి సబిత ఆధ్వర్యంలో గ్రామ దేవతలు పోచమ్మ, ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్ఠ చేశారు. శ్రీధర్ స్వామి ఆధ్వర్యంలో భ్రమరాంబికా సమేత శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయంలో మహాకుంభాభిషేకం నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ఠతో గ్రామంలో పండుగా వాతావరణం ఏర్పడ్డింది. కార్యక్రమంలో ఎంపీటీసీ కూరెళ్ల రాజుగౌడ్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సమాజానికి ప్రభుత్వం కృషి



మిరుదొడ్డి: పరీక్షలు చేయించుకుంటున్న జెడ్పీటీసీ లక్ష్మి



హుస్నాబాద్: శిబిరాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత

మిరుదొడ్డి(దుబ్బాక): ఆరోగ్య సమాజ నిర్మాణానికి ప్రభుత్వం కృషి చేస్తోందని జెడ్పీటీసీ సూకూరి లక్ష్మీ లింగం, ఉమ్మడి జిల్లా డీసీసీబీ డైరెక్టర్ బక్కి వెంకటయ్య అన్నారు. మండలంలోని అందె గ్రామంలో కంటి వెలుగు శిబిరాన్ని బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా జెడ్పీటీసీ లక్ష్మీలింగం కంటి పరీక్షలు చేయించుకున్నారు. కంటి సమస్యలు ఉన్నవారు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు, ఏఎంసీ చైర్మన్ వల్లాల సత్యనారాయణ, పీహెచ్‌సీ డాక్టర్ సమీనా సుల్తానా, సర్పంచ్ చుక్క శంకర్, ఎంపీటీసీ లలిత, తదితరులు పాల్గొన్నారు.

హుస్నాబాద్: గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న కంటి వెలుగు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత అన్నారు. బుధవారం పట్టణంలోని 6వ వార్డులో కంటి వెలుగు శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. నేత్ర సమస్యలు ఉన్న వారు పరీక్షలు చేయించుకోవాలని, అవసరమైన వారికి కంటి అద్దాలు, మందులను అందిస్తారని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజమల్లయ్య, వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనిత, కౌన్సిలర్ పున్న లావణ్య, వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అక్కన్నపేట(హుస్నాబాద్): మండలంలోని చౌటపల్లిలో కంటి వెలుగు వైద్యశిబిరాన్ని జెడ్పీ వైస్ చైర్మన్ రాయిరెడ్డి రాజిరెడ్డి, ఎంపీపీ మాలోత్ లక్ష్మీ, జెడ్పీటీసీ భూక్య మంగ ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ గద్దల రమేష్, ఎంపీటీసీ గంగాధరి సుగుణ, మాజీ జెడ్పీటీసీ మాలోత్ భీలునాయక్, ఎంపీడీఓ సత్యపాల్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

మద్దూరు(హుస్నాబాద్): మండలంలోని మర్మాములలో కంటి వెలుగు శిబిరాన్ని బుధవారం వైస్ ఎంపీపీ మల్లిపెద్ది సుమలత ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీఓ ఖాజా మొయినొద్దీన్, వైద్యాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

బెజ్జంకి(సిద్దిపేట): మండలంలోని గాగిల్లాపూర్, చిలాపూర్‌లో కంటి వెలుగు శిబిరాన్ని ఎంపీపీ లింగాల నిర్మల పరిశీలించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కనగండ్ల కవిత, ఎంపీడీఓ రాము, ఏఎంసీ చైర్మన్ కచ్చు రాజయ్య, సర్పంచ్‌లు అన్నాడి సత్యనారాయణరెడ్డి, రావుల మొండయ్య, ఎంపీటీసీ మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

హామీల అమలులో ప్రభుత్వం విఫలం



మాట్లాడుతున్న సురేందర్ రెడ్డి

హుస్నాబాద్: హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని, బీఆర్ఎస్ నాయకులు పేదోళ్లను దోచి పెద్దోళ్లకు పెడుతున్నారని బీజేపీ నియోజకవర్గ నాయకులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి, బొమ్మ శ్రీరాంచక్రవర్తి ఆరోపించారు. పట్టణంలో బుధవారం రాత్రి శివాలయం వద్ద నిర్వహించిన బీజేపీ కార్నర్ మీటింగ్‌లో మాట్లాడారు. వాడకో బెల్ట్ షాపు పెట్టి యువతను మద్యానికి బానిసలుగా మార్చి ప్రభుత్వం ఖజానా నింపుకుంటుందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో గ్రామాలు, పట్టణాలు అభివృద్ధి జరిగిందని, రాష్ట్రంలో వచ్చేది బీజేపీ ప్రభుత్వమేనని అన్నారు. పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్‌బాబు, జిల్లా ఉపాధ్యక్షుడు విజయపాల్‌రెడ్డి, దొడ్డి శ్రీనివాస్, విద్యాసాగర్, వేణుగోపాల్ రావు, సతీష్ పాల్గొన్నారు.

జీవాలకు ముందస్తు టీకాలు వేయించాలి



మందులు వేస్తున్న సర్పంచ్ భాగ్య

దుబ్బాక: జీవాల ఆరోగ్యంపై పశుపోషకులు శ్రద్ధ వహించాలని, ముందస్తుగా టీకాలు వేయించాలని సర్పంచ్ గడ్డమీది భాగ్య అన్నారు. బుధవారం దౌల్తాబాద్ మండలం తిర్మలాపూర్‌లో నిర్వహించిన పశువైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. రైతుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని, ప్రతీ రైతు పశువులకు నట్టల నివారణ మందులు వేయించుకోవాలని ఆమె కోరారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి రాజిరెడ్డి, రైతులు ఉన్నారు.

బెజ్జంకిలో..

బెజ్జంకి(సిద్దిపేట): గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులు వేయించాలని బెజ్జంకి ఎంపీపీ లింగాల నిర్మల సూచించారు. బుధవారం బెజ్జంకిలో ఏర్పాటు చేసిన పశువైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. పశువుల పెంపకందారులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కనగండ్ల కవిత, పశు వైద్యాధికారి శ్రీకాంత్‌రెడ్డి, సర్పంచ్ ద్యావనపెల్లి మంజుల, ఏఎంసీ చైర్మన్ కచ్చు రాజయ్య, మండల కోఆప్షన్ సభ్యులు మహిపాల్‌రెడ్డి, మల్లేశం, శ్రీనివాస్, పశు వైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **అభినందన**

హుస్నాబాద్: ఆరోగ్యవంత సమాజ నిర్మాణానికి ప్రతీ ఒక్కరు పాటుపడాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత అన్నారు. పట్టణంలో నిర్వహించిన 21 కి.మీ. పరుగులో పాల్గొన్న ఫిజికల్ డైరెక్టర్ బూట్ల రాజమల్లయ్యను, ఆయన సతీమణి లలితా దేవిలను బుధవారం అభినందించి, సన్మానించారు. 52 వయస్సులో ఆఫ్ మారథాన్ 21కె పరుగు పూర్తి చేసి యువతకు ఆదర్శంగా నిలిచారని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనిత, కౌన్సిలర్ దొడ్డి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కేడం లింగమూర్తి, వెన్న రాజు, మిత్ర మండలి–87 బృందం సభ్యులు కానుగుల మోహన్, శ్రీనివాస్ గౌడ్, చిత్తారి శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

◆ **దాతల సహకారం అభినందనీయం**

మర్కూక్(గజ్వేల్): ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు దాతల సహకారం అభినందనీయమని సర్పంచ్ అచ్చంగారి భాస్కర్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలోని పాఠశాల విద్యార్థులకు శ్రీసాయి అన్నపూర్ణ ట్రస్ట్ బెంగుళూరు సౌజన్యంతో 200 మంది విద్యార్థులకు సర్పంచ్ భాస్కర్ చేతుల మీదుగా రాగి జావ అందజేశారు. ప్రతీ రోజు ఉదయాన్నే పాఠశాలకు వచ్చే విద్యార్థులు ఖాళీ కడుపుతో చదువుకోకూడదనే ఆలోచనతో రాగి జావను అందించనున్నట్లు తెలిపారు. అనంతరం మర్కూక్ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్న పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, పద్మారెడ్డి, వందన, లావణ్య, అంగన్‌వాడీ టీచర్ శ్రీలత, ఎఎన్‌ఎం స్వప్న, ఆశావర్కర్ లక్ష్మి, బాలమ్మ పాల్గొన్నారు

◆ **కొనుగోలు కేంద్రాల ఏర్పాటు**

తొగుట(దుబ్బాక): పొద్దుతిరుగుడు పంట సాగు చేసిన రైతులకు మద్దతు ధర అందించేందుకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తోందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి తెలిపారు. సిద్దిపేట, గజ్వేల్‌లలో గురువారం ఉదయం 11.30 గంటలకు మంత్రి హరీశ్‌రావు కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తారని, క్వింటాలుకు రూ.6,400ల మద్దతు ధర అందిస్తామని తెలిపారు. దళారులకు పంటను అమ్మి నష్టపోవద్దని రైతులకు సూచించారు.

◆ **25న ఇంటర్వ్యూలు**

తొగుట(దుబ్బాక): మైనారిటీ కార్పొరేషన్ ద్వారా ఉపాధి పథకాలకు దరఖాస్తు చేసుకున్న వారికి ఈ నెల 25న ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ శ్రీధర్ తెలిపారు. ఉదయం 11 గంటలకు ఎంపీడీఓ కార్యాలయంలో బ్యాంకు అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని, దరఖాస్తులుదారులు సకాలంలో హాజరుకావాలని సూచించారు.

◆ **కొనసాగనున్న అవగాహన**

సిద్దిపేటఎడ్యుకేషన్: తెలంగాణ స్టేట్ స్కిల్ నాలెడ్జ్ సెంటర్(టీఎస్‌కేసీ) ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులకు అందిస్తున్న అవగాహన కార్యక్రమం ఈ నెల 25వరకు కొనసాగుతుందని ప్రిన్సిపాల్ డాక్టర్ జీవన్‌కుమార్ తెలిపారు. విద్యార్థినులు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

◆ **నూతన కార్యవర్గం**

అక్కన్నపేట(హుస్నాబాద్): మండలంలోని చౌటపల్లి గ్రామ పురుషుల పొదుపు సంఘం అధ్యక్షుడిగా గంటల శ్రీనివాస్‌ను ఎన్నుకున్నట్లు సమితి అధ్యక్షుడు రంగు తిరుపతి బుధవారం తెలిపారు. ఉపాధ్యక్షుడిగా ఇల్లందుల రమేష్, కార్యవర్గ సభ్యులుగా మంద మల్లేశం, గంటల రాము, రామచంద్రం, నాగభూషణంను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సమితి గణకుడు ఇల్లందుల రవితేజ, పాలకవర్గం సభ్యులు ఉన్నారు.

◆ **బియ్యం అందజేత**

మిరుదొడ్డి(దుబ్బాక): అక్బర్‌పేట–భూంపల్లి మండలం మోతె గ్రామంలో ఇటీవల మృతి చెందిన జంగం ఎల్లయ్య, తలారి భిక్షపతి కుటుంబాలకు సర్పంచ్ కాలేరు శ్రీనివాస్ 50 కిలోల బియ్యం అందించారు. కార్యక్రమంలో నాయకులు రాజేశ్వర్, యాదయ్య, రవి, రంజిత్, చంద్రం, నరేష్‌రెడ్డి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

◆ **యువతి వివాహానికి..**

మండల కేంద్రంలోని మిరుదొడ్డిలో నిరుపేద కాన్గంటి మల్లేశం కూతురు వివాహానికి బీజేపీ మండల అధ్యక్షుడు ఎల్ముల దేవరాజు క్వింటాల్ బియ్యం అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు మల్లేశం, శ్రీనివాస్, స్వామి, నందు, రాములు, సంజీవ్, రాజు, కుమార్, మహేష్, యాదగిరి ఉన్నారు.

◆ **మొక్కల తొలగింపుపై విచారణ**

హుస్నాబాద్‌రూరల్: హుస్నాబాద్ మండలం మహ్మదాపూర్‌లో తొలగించిన హరితహారం మొక్కలపై విచారణకు ఆదేశించినట్లు ఎంపీడీఓ కుమారస్వామి తెలిపారు. హరితహారం కార్యక్రమంలో మొక్కలను నాటిస్తుంటే వాటిని రక్షించాల్సింది పోయి తొలగించడం నేరమన్నారు. ఎంపీఓ, ఏపీఓలు క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి కలెక్టర్‌కు నివేదిక అందిస్తామని తెలిపారు.

◆ **నూతన నియామకం**

బెజ్జంకి(సిద్దిపేట): మండలంలోని పెరుకబండ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడిగా కర్రావుల తిరుపతిని నియమించినట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు రత్నాకర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు, మాకొండూర్ ఇన్‌చార్జి కవ్వంపెల్లి సత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి తదితరులకు తిరుపతి కృతజ్ఞతలు తెలిపారు.

◆ **పాఠశాలను తెరిపించాలి**

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): పట్టణంలోని ఇందిరానగర్ ఎంపీపీ పాఠశాలను తిరిగి తెరిపించాలని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. బుధవారం సిద్దిపేటలో ఆయన మాట్లాడుతూ మూసివున్న ప్రభుత్వ పాఠశాల గోడలపై ఓ కుల సంఘం భవనానికి సంబంధించినదని రాసి వుందని, సంబందిత అధికారులు విచారణ చేసి చర్యలు తీసుకోవాలని కోరారు.

◆ **గడువు పెంపు**

బెజ్జంకి(సిద్దిపేట): తెలంగాణ మోడల్ స్కూల్‌లో 6 నుంచి 10వ తరగతి వరకు మిగులు సీట్లలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ హర్జిత్ కౌర్ బుధవారం తెలిపారు. అర్హులైన విద్యార్థులు మార్చి 1వ తేదీలోపు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

◆ **న్యాయవాదుల నిరసన**

సిద్దిపేటకమాన్: నల్గొండ జిల్లాలో అడ్వకేట్ సురేందర్‌పై జరిగిన దాడిని ఖండిస్తూ సిద్దిపేట కోర్టు ఎదుట న్యాయవాదులు బుధవారం నిరసన తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జనార్ధన్‌రెడ్డి, కార్యదర్శి మంతూరి సత్యనారాయణ మాట్లాడుతూ.. కోర్టు విధులు ముగించుకుని వెళుతున్న న్యాయవాదిపై దాడి చేయడం అమానుషం అన్నారు. ఇలాంటి ఘటనలు జరుగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. న్యాయవాదులు సాయిబాబ, ఆత్మరాములు, కనకయ్య, లక్ష్మీనారాయణ, వెంకటచారి, ప్రసాద్, ప్రకాష్, శ్రీనివాస్, రాజు, రేష్మ, సరిత పాల్గొన్నారు.

◆ **వార సంత ప్రారంభం**

చేర్యాల(సిద్దిపేట): మండలంలోని రాంపూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన వార సంతను బుధవారం సర్పంచ్ తివారి దినేష్ ప్రారంభించారు. కార్యదర్శి రాజమణి, ఎంపీటీసీ సుధారాణి, ఉపసర్పంచ్ నర్సిరెడ్డి, వార్డు సభ్యులు కిష్టయ్య, రాజు, జయమ్మ, గ్రామశాఖ అధ్యక్షుడు కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.